Namasthe Telangana Dt 17/05/17

# జీవన ప్రమాణాలు పెరగడానికి కొత్త ఆవిష్కరణలు అవసరం

## మెట్రోరైలు ఎండీ ఎన్వీఎస్ రెడ్డి




ఇంజినీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియాలో జరిగిన నేషనల్ టెక్నాలజీ డే వేడుకల్లో పాల్గొన్న మెట్రోరైలు ఎండీ ఎన్వీఎస్ రెడ్డి

సిటీబ్యూరో, నమస్తే తెలంగాణ: అన్ని రంగాల్లో జీవన ప్రమాణాలు పెరగడానికి నిరంతరం కొత్త ఆవిష్కరణలు జరుగాలని మెట్రోరైలు ఎండీ ఎన్వీ ఎస్ రెడ్డి అభిప్రాయపడ్డారు. ఇంజినీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇం డియాలో జరిగిన నేషనల్ టెక్నాలజీ డే వేడుకలకు ఎన్వీ ఎస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాస్ రాపిడ్ ట్రాన్సిస్ట్ సిస్టం ఫర్ సిటీస్ అంశంపై మాట్లాడారు. యువ సాంకేతిక నిపుణులు కొత్త ఆలో చనలతో ముందుకు వచ్చి మెరుగైన జీవితానికి అవసరమైన కృషి చేయాలని పిలుపునిచ్చారు. నిత్య జీవితంలో ఎదురవుతున్న సవాళ్లకు పరిష్కారం కనుగోవాలని సూచించారు. ఇంధన వనరులను కాపాడుకో వాలని అన్నా రు. ఎకనామిక్ గ్రోత్ అండ్ పర్యావరణ పరిరక్షణ మధ్య సమతుల్యత ఉం డేలా కృషి చేయాలన్నారు. మెట్రోరైలు ప్రాజెక్టు వల్ల హైద రాబాద్ ప్రజల లివెబిలిటీ ఇండెక్స్ పెరుగుతుందని అభిప్రాయపడ్డారు. దీని నిర్మాణంలో అనేక సరికొత్త సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించినట్లు చెప్పారు. కమ్యూనికేషన్ బేస్డ్ ట్రైన్ కంట్రోల్(సీబీటీసీ) విధానం, ప్రీ కాస్ట్ కన్‌స్ట్రక్షన్ మెథడ్స్, ఎనర్జీ సేవింగ్స్ సిస్టం(స్టేషన్లు, డిపోల్లో సోలార్ సిస్టం), ఆటోమేటిక్ ట్రైన్ కంట్రోల్(ఏటీసీ), ఆటోమేటిక్ ట్రైన్ ఆపరేషన్(ఏటీవో), ఆటోమేటిక్ ట్రైన్ ప్రొటెక్షన్(ఏటీపీ) వంటి విధానాలతో నిర్మిస్తున్నట్లు చెప్పారు. ఈ సదస్సులో ఈఎస్సీఐ ప్రొఫెసర్ డీఎన్ రెడ్డి, ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజినీర్స్ ప్రొఫెసర్ జీఎల్.రావు, ఫ్యాకల్టీ మెంబర్లు, ఇంజినీరింగ్ విద్యార్థులు పాల్గొన్నారు.